RNI No. APTEL/2010/ 36692 AKSHARA PRAKASAM aksharaprakasam@gmaiil.com

అక్షర ప్రకాశం

Published From Prakasam People News Paper

సంపుటి : 15 సంచిక : 318 అక్టోబర్ 8 గురువారం 2026 ప్రకాశం పేజీలు : 4 వెల - 2

పాతికేళ్ల ప్రజా ప్రస్థానం..

ప్రధాని మోదీకి ఏపీ కేబినెట్ అభినందన తీర్మానం

- 25 ఏళ్ల ప్రజా ప్రస్థానాన్ని కొనియాడిన రాష్ట్ర మంత్రివర్గం
- భారత్ ప్రతిష్ఠను ప్రపంచ వేదికపై పెంచారని ప్రశంస
- దూరదృష్టి, సమర్థ పాలనతో దేశానికి దిశానిర్దేశం చేస్తున్నారని కితాబు
- దేశసేవలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్ష

ఆంధ్రప్రదేశ్, అక్టోబర్ 7 : ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాతికేళ్ల ప్రజా ప్రస్థానాన్ని పురస్కరించుకుని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రిమండలి ఆయన కు ఘనంగా అభినందనలు తెలియ జేసింది. ముఖ్యమంత్రిగా, ప్రధానమం త్రిగా దేశానికి స్ఫూర్తిదాయక నాయక త్వాన్ని అందిస్తున్నారని కొనియాడుతూ రాష్ట్ర కేబినెట్ ప్రత్యేక తీర్మానాన్ని ఆమోదించింది. అసాధారణ క్రమశిక్షణ, నిబద్ధత, గొప్ప దార్శనికతతో మోదీ దేశానికి విశిష్ట సేవలు అందిస్తున్నారని మంత్రివర్గం ప్రశంసించింది. తన దార్శనికత, స్పష్టమైన లక్ష్యాలు, సమర్ధవంతమైన పాలనతో భారత్‌ను ప్రపంచపటంలో అత్యున్నత స్థానంలో నిలిపారని తీర్మానంలో పేర్కొంది. మౌలిక సదుపాయాలు, సాంకేతికత, సంక్షేమం, పారిశ్రామిక రంగాల్లో దేశాన్ని అభ్యుదయ పథంలో నడిపిస్తున్నారని మంత్రివర్గం స్పష్టం చేసింది. సృజనాత్మకతకు, నూతన ఆవిష్కరణలకు పెద్దపీట వేస్తూ పారదర్శకమైన, వేగవంతమైన పాలన అందిస్తున్నారని అభిప్రాయపడింది. సహకార సమాఖ్య స్ఫూర్తితో రాష్ట్రాలను భాగస్వాములుగా చేస్తూ దేశాన్ని సర్వతోముఖాభివృద్ధి వైపు నడిపిస్తున్నారని కొనియాడింది. అంతర్జాతీయంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్నప్పటికీ, ప్రధాని మోదీ దేశానికి స్థిరమైన, పటిష్ఠమైన నాయకత్వాన్ని అందిస్తున్నారని కేబినెట్ వెల్లడించింది. సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుంటూనే, దేశ ప్రయోజనాలకు అత్యంత ప్రాధాన్యమిచ్చి అంతర్జాతీయ వేదికలపై భారత్ గౌరవాన్ని ఇనుమడింపజేశారని ప్రశంసించింది. వ్యూహాత్మక భాగస్వామ్యాల ద్వారా ప్రపంచ దేశాలతో దౌత్య సంబంధాలను బలోపేతం చేయడంలో మోదీ కృషి అనిర్వచనీయమని అభిప్రాయపడింది. ఆధునిక, సాంకేతిక, స్వయం సమృద్ధి కలిగిన నవభారత నిర్మాణానికి ప్రధాని మోదీ చేస్తున్న కృషి ప్రశంసనీయమని ముఖ్యమంత్రి పేర్కొన్నట్లు తీర్మానం తెలిపింది. మోదీ దార్శనికత, రాజనీతిజ్ఞతతో భారత ప్రగతికి పటిష్ఠమైన పునాదులు పడ్డాయని ఏపీ మంత్రివర్గం అభిప్రాయపడింది. 21వ శతాబ్దం ప్రధాని మోదీ నాయకత్వానిదేనని, దేశసేవలో ఆయన మరిన్ని మైలురాళ్లను అధిగమించాలని ఆకాంక్షిస్తూ కేబినెట్ తన తీర్మానంలో పేర్కొంది.

ఏపీలో కొత్త విమానాశ్రయాలు ఏర్పాటు

చేయబోతున్నాం

- కుప్పం, శ్రీకాకుళం విమానాశ్రయాలకు భూసేకరణ పూర్తయిందన్న రామ్మోహన్ నాయుడు
- భోగాపురం ఎయిర్‌పోర్టుతో పారిశ్రామికంగా ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందుతుందని ధీమా
- విశాఖ ఎకనామిక్ రీజియన్ త్వరలోనే వాస్తవరూపం దాల్చుతుందన్న కేంద్ర మంత్రి

భోగాపురం, అక్టోబర్ 7 : ఏపీలో కొత్త విమానాశ్రయాలను ఏర్పాటు చేయనున్నట్లు కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. శ్రీకాకుళం, కుప్పం, నాగార్జున సాగర్ సమీపంలో, అమరావతి వంటి ప్రాంతాల్లో ఈ నూతన విమానాశ్రయాలు రానున్నాయని చెప్పారు. ఇప్పటికే శ్రీకాకుళం, కుప్పం ఎయిర్‌పోర్టులకు 265, ఏపీఈపీడీసీఎల్‌లో 160, ఏపీసీపీడీసీఎల్‌లో 115, జెన్‌కోలో 73, ట్రాన్స్‌కోలో 14 పోస్టులను భర్తీ చేసినట్లు వెల్లడించారు. గ్రామ/వార్డు సచివాలయాల ద్వారా 7,000 మందికి పైగా ఎనర్జీ అసిస్టెంట్లను భర్తీ చేశామని చెప్పుకొచ్చారు.

'సూర్య ఘర్' ద్వారా 6 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్..

తమ ప్రభుత్వం విద్యుత్ ఛార్జీలను పెంచలేదని మంత్రి తెలిపారు. గడిచిన మూడేళ్లలో విద్యుత్ ఛార్జీలను పెంచకుండా నాణ్యమైన కరెంట్ సరఫరా చేస్తున్నామని అన్నారు. 'సూర్య ఘర్' ద్వారా 6 లక్షల ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత/సబ్సిడీ విద్యుత్ లబ్ధి చేకూరుతుందని వివరించారు. సూర్య ఘర్, పీఎం-కుసుమ్ ద్వారా రైతులకు పగటిపూటే నాణ్యమైన కరెంట్ అందజేస్తున్నామని చెప్పారు. వేల కోట్ల రూపాయలతో కొత్త సబ్‌స్టేషన్లు, ట్రాన్స్‌మిషన్ లైన్ల నిర్మాణం పూర్తి చేశామని మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు.

చెరువు కట్ట రోడ్డుకు మహర్దశ రావాలి

మార్కాపురం, అక్షర ప్రకాశం : జిల్లా కేంద్రంగా రూపుదిద్దుకుంటున్న మార్కాపురం పట్టణాన్ని మరింత సుందరంగా, అభివృద్ధి చెందిన నగరంగా తీర్చిదిద్దేందుకు మౌలిక వసతుల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని కాంగ్రెస్ పార్టీ నాయకుడు డా. షేక్ మహబూబ్ వలి అన్నారు. ఇందులో భాగంగా పట్టణానికి ప్రధాన ముఖద్వారంగా ఉన్న చెరువు కట్ట రోడ్డును ఆధునిక పద్ధతుల్లో అభివృద్ధి చేయాలని కోరారు. ఒంగోలు వైపు నుంచి మార్కాపురం వచ్చే ప్రజలకు ముందుగా కనిపించే ప్రధాన మార్గాల్లో చెరువు కట్ట రహదారి ఒకటని తెలిపారు. ఈ రహదారిని అభివృద్ధి చేయడం ద్వారా పట్టణ ప్రవేశ ప్రాంతానికి కొత్త రూపు తీసుకురావడంతో పాటు వాహనదారులకు మెరుగైన రాకపోకల సౌకర్యం కల్పించవచ్చన్నారు. రహదారిని నాణ్యతా ప్రమాణాలతో నిర్మించి అవసరమైన చోట్ల గుంతలను తొలగించి, రహదారి సౌకర్యాలను మెరుగుపరచాలని సూచించారు. చెరువు కట్ట రోడ్డుకు ఇరువైపులా సుందరీకరణ చేపట్టి, దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమరవీరులు, ప్రముఖ జాతీయ నాయకుల విగ్రహాలను ఏర్పాటు చేస్తే ఈ ప్రాంతానికి ప్రత్యేక ఆకర్షణ వస్తుందని పేర్కొన్నారు. దీంతో అభివృద్ధితో పాటు దేశభక్తి, చారిత్రక స్ఫూర్తిని ప్రజలకు అందించే వాతావరణం ఏర్పడుతుందన్నారు. అదేవిధంగా కాలువ గట్టుపై ఉన్న ప్రధాన రహదారిని కూడా ఆధునిక ప్రమాణాలతో అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు. మెరుగైన రహదారి వ్యవస్థతో పట్టణంలో రాకపోకలు సులభతరం కావడంతో పాటు వ్యాపార, వాణిజ్య కార్యకలాపాలకు కూడా మరింత ఊతం లభిస్తుందని తెలిపారు. మార్కాపురం చెరువు అభివృద్ధికి కూడా ప్రత్యేక ప్రణాళిక రూపొందించాలని డా. మహబూబ్ వలి సూచించారు. చెరువులోని ముళ్లకంపలు, అనవసరమైన వృక్ష సంపదను తొలగించి పరిసరాలను శుభ్రపరచి, సుందరీకరణ పనులు చేపట్టాలని కోరారు. చెరువు పరిసరాలను పర్యాటక, ఆహ్లాదకర ప్రాంతంగా అభివృద్ధి చేస్తే పట్టణ ప్రజలకు మంచి వినోద, విహార ప్రదేశం అందుబాటులోకి వస్తుందన్నారు. జిల్లా కేంద్రంగా మార్కాపురానికి ఉన్న ప్రాధాన్యాన్ని దృష్టిలో ఉంచుకుని రహదారులు, పారిశుధ్యం, సుందరీకరణ, పర్యాటక అభివృద్ధి తదితర అంశాలపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం మార్కాపురం అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ చూపి అవసరమైన నిధులు కేటాయిస్తే పట్టణ రూపురేఖలు మరింతగా మారి ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు అందుబాటులోకి వస్తాయని ఆశాభావం వ్యక్తం చేశారు.

బాపట్లలో ఘనంగా సేవా జ్యోతి యాత్ర

బాపట్ల, అక్షర ప్రకాశం : బాపట్లలో సేవా సంకల్ప అభియాన్ మహోత్సవాల్లో భాగంగా సేవా జ్యోతి యాత్ర ఘనంగా నిర్వహించారు. ప్రజా సేవలో 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బుధవారం నిర్వహించిన ఈ యాత్ర అన్నం సతీష్ ప్రభాకర్ కాపు కళ్యాణ మండపం నుంచి ప్రారంభమైంది. ముందుగా ఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ పార్టీ శ్రేణులను ఉద్దేశించి చేసిన ప్రసంగాన్ని ఎల్ఈడీ తెరపై నాయకులు, కార్యకర్తలు వీక్షించారు. అనంతరం జ్యోతి వెలిగించి వాహనంపై ఉంచి కళ్యాణ మండపం నుంచి పట్టణంలోని ప్రధాన వీధుల మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు సేవా జ్యోతి యాత్ర నిర్వహించారు. అంబేద్కర్ సర్కిల్ వద్ద జరిగిన సభలో నాయకులు ప్రసంగించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మువ్వల వెంకటరమణ రావు మాట్లాడుతూ, ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో దేశం అభివృద్ధి దిశగా సాగుతోందని, ప్రజా ప్రయోజనాల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. ముఖ్యఅతిథి రాష్ట్ర ఉపాధ్యక్షులు సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ, 2047 నాటికి వికసిత్ భారత్ సాధించే లక్ష్యంతో కేంద్ర ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. ఎమ్మెల్సీ పోతుల సునీత మాట్లాడుతూ, నరేంద్ర మోదీ ఆయురారోగ్యాలతో మరిన్ని సంవత్సరాలు దేశానికి సేవలందించాలని, భారతదేశం విశ్వగురు స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు మామిడి రమేష్ కుమార్, పట్టణ అధ్యక్షులు బ్రహ్మాండం బాల నారాయణ, ప్రధాన కార్యదర్శి సుగ్గున గణేష్ బాబు, కాకర్ల శ్రీ వెంకటేశ్వరరావు, పార్లమెంట్ కన్వీనర్ బండారుపల్లి హేమంత్ తదితర నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

రోడ్డున పడ్డ లక్షల విలువైన డీసీసీబీ సేఫ్ లాకర్!

- పీఏసీఎస్‌కు భవనం, గోదాము నిర్మించాలి

వి.మాడుగుల, అక్షర ప్రకాశం : అనకాపల్లి జిల్లా వి.మాడుగుల మండలం ఎం.కోడూరు పీఏసీఎస్‌కు చెందిన లక్షల విలువైన డీసీసీబీ సేఫ్ లాకర్ రోడ్డుపక్కన ఎండకు ఎండి, వానకు తడుస్తూ నిరుపయోగంగా పడిఉండటం విమర్శలకు దారితీస్తోంది. విలువైన ప్రజాధనం ఇలా బహిరంగంగా పాడైపోతుండటంపై స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.పీఏసీఎస్ కార్యదర్శి బి.రామ్‌నాయుడు మాట్లాడుతూ.. పాత భవనం తొలగించడంతో ప్రస్తుతం అద్దె భవనంలో కార్యకలాపాలు నిర్వహిస్తున్నామని, అక్కడ స్థలం లేకపోవడంతో లాకర్‌ను బయట ఉంచాల్సి వచ్చిందని తెలిపారు. సొసైటీకి శాశ్వత భవనం, గోదాము నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.రైతులకు ఇప్పటికే భారీగా రుణాలు అందిస్తున్నప్పటికీ, గోదాము లేకపోవడంతో ఎరువుల నిల్వ, పంపిణీలో ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ప్రభుత్వం, ఉన్నతాధికారులు వెంటనే స్పందించి పీఏసీఎస్‌కు భవనం, గోదాము నిర్మించడంతో పాటు విలువైన సేఫ్ లాకర్‌ను భద్రపరచాలని రైతులు, గ్రామస్తులు కోరుతున్నారు.

పేరలి-తుమ్మలపల్లి నూతన రహదారి నిర్మాణానికి శంకుస్థాపన

బాపట్ల, అక్షర ప్రకాశం : బాపట్ల నియోజకవర్గం కర్లపాలెం మండలం పేరలి గ్రామంలో రూ.2 కోట్ల భారీ నిధులతో చేపట్టనున్న పేరలి-తుమ్మలపల్లి నూతన రహదారి నిర్మాణ పనులకు శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు ముఖ్య అతిథిగా హాజరై శాస్త్రోక్తంగా భూమి పూజ చేసి రహదారి నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేరలి నుంచి తుమ్మలపల్లి వరకు నూతన రహదారి నిర్మాణం పూర్తయితే రెండు గ్రామాల మధ్య రవాణా సౌకర్యం మరింత మెరుగుపడుతుందని తెలిపారు. స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ప్రయాణ ఇబ్బందులు తొలగడంతో పాటు, రైతులు, విద్యార్థులు, ప్రజలకు రాకపోకలు సులభతరం అవుతాయని పేర్కొన్నారు. రూ.2 కోట్ల నిధులతో చేపడుతున్న ఈ రహదారి నిర్మాణాన్ని నాణ్యతా ప్రమాణాలతో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని సంబంధిత అధికారులను సూచించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

- బాపట్ల జిల్లా ప్రభుత్వ ఏరియా ఆస్పత్రిలో వైద్య ఆరోగ్యశాఖ కాంట్రాక్ట్ ఉద్యోగుల ధర్నా

- జేఏసీ సభ్యుడు సత్యం రాజు

బాపట్ల, అక్షర ప్రకాశం : వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ పద్ధతిలో పనిచేస్తున్న ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బాపట్ల జిల్లా ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వద్ద కాంట్రాక్ట్ ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. తమకు ఎదురవుతున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. ఈ సందర్భంగా జేఏసీ సభ్యుడు సత్యం రాజు మాట్లాడుతూ వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులు ఏళ్ల తరబడి విధులు నిర్వహిస్తూ ప్రజలకు వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని తెలిపారు. అయినప్పటికీ ఉద్యోగుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారం కాకపోవడంతో వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్ట్ ఉద్యోగులను క్రమబద్ధీకరించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలకు సంబంధించిన సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

అలాగే ఉద్యోగులకు సంబంధించిన ఇతర సేవా సమస్యలను కూడా పరిష్కరించి, వారికి న్యాయం జరిగేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. వైద్య ఆరోగ్యశాఖలో కాంట్రాక్ట్ ఉద్యోగులు విధుల్లో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, తమ సమస్యలను పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఆశించిన స్థాయిలో పరిష్కారం లభించలేదని సత్యం రాజు తెలిపారు. తమ డిమాండ్లను ప్రభుత్వం సానుకూలంగా పరిశీలించి తగిన నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్రవ్యాప్తంగా ఆరోగ్యశాఖలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగులు తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం వివిధ రూపాల్లో ఆందోళనలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఉద్యోగుల డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేయకుండా చర్చల ద్వారా పరిష్కరించేందుకు ముందుకు రావాలని కోరారు. కాంట్రాక్ట్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడంతో పాటు, వారి సేవలకు తగిన గుర్తింపు, ఉద్యోగ భద్రత కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. తమ సమస్యలు పరిష్కరించే వరకు ప్రజాస్వామ్య పద్ధతిలో ఆందోళనలను కొనసాగిస్తామని తెలిపారు. ఈ ధర్నాలో వైద్య ఆరోగ్యశాఖకు చెందిన పలువురు కాంట్రాక్ట్ ఉద్యోగులు పాల్గొని తమ డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు.

నవోదయ కోచింగ్ పుస్తకాల పంపిణి కార్యక్రమాలు

చీమకుర్తి, అక్షర ప్రకాశం : చీమకుర్తి పట్టణంలో జడ్పీ హైస్కూల్ నందు శిద్దా వెంకట సుబ్బారావు జ్ఞాపకార్థంగా వారి కుమారుడు శిద్దా సుధాకర్ విద్యార్థులకు ఏర్పాటు చేసిన నవోదయ కోచింగ్ బుక్స్‌లను స్కూల్ ఉపాధ్యాయులకు అందించిన సంతనూతలపాడు నియోజకవర్గ శాసనసభ్యులు గౌ. శ్రీ. బి. ఎన్. విజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో AMC చైర్మన్ మన్నం ప్రసాద్, బాపట్ల పార్లమెంటు ఉపాధ్యక్షులు గొల్లపూడి సుబ్బారావు, మండల విద్యాశాఖ అధికారులు, చీమకుర్తి మండల అధ్యక్షులు గొట్టిపాటి రాఘవరావు, టౌన్ సెక్రటరీ అవనిగడ్డ శేషయ్య, సీనియర్ నాయకులు యద్దలపల్లి రామబ్రహ్మం, రాయపాటి రాంబాబు, కందిమల్ల గంగాధర్, గొల్లపూడి కోటి,మద్ది వెంకట్రావు, నూకల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

మాడుగులలో వైభవంగా వినాయక నిమజ్జనం

ఆకట్టుకున్న కాశీ అఘోరాల విన్యాసాలు

మాడుగుల, అక్షర ప్రకాశం : స్థానిక అనకాపల్లి జిల్లా మండలం మండల కేంద్రమైన పంచాయతీ కార్యాలయం సమీపంలో 'డేరింగ్ బాయ్స్' ఆధ్వర్యంలో ప్రతిష్ఠించిన జగన్నాథ రూప వినాయకుడి అనుపోత్సవం (నిమజ్జనం) బుధవారం రాత్రి అత్యంత వైభవంగా జరిగింది.

పారిశుధ్య కార్మికులను వేధిస్తే క్రిమినల్ కేసులు!

- ఏటీఎం కార్డులు, పాస్ పుస్తకాలు లాక్కోవడం నేరం: చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు హెచ్చరిక

చిలకలూరిపేట, అక్షర ప్రకాశం : మున్సిపల్ శానిటరీ కార్మికులను అప్పుల పేరుతో వేధిస్తూ వారి ఏటీఎం కార్డులు, రేషన్ కార్డులు, బ్యాంక్ పాస్ పుస్తకాలు మరియు పాన్ కార్డులను స్వాధీనం చేసుకుంటున్న వడ్డీ వ్యాపారులపై చిలకలూరిపేట మున్సిపల్ కమిషనర్ పి. శ్రీహరి బాబు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్మికుల ఖాతాల్లో నెలవారీ జీతం జమకాగానే వడ్డీ వ్యాపారులు వారి ఏటీఎం కార్డుల ద్వారా మొత్తం సొమ్మును డ్రా చేసుకుంటున్నారని ఆయన తెలిపారు. దీనివల్ల కార్మికులు తమ కుటుంబ అవసరాలకు, నిత్యావసర సరుకులు కొనుక్కోవడానికి కూడా డబ్బులు లేక తీవ్ర దయనీయ పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్మార్గమైన చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని కమిషనర్ స్పష్టం చేశారు. కార్మికుల వద్ద నుండి తీసుకున్న కార్డులు, పాస్ పుస్తకాలను వడ్డీ వ్యాపారులు వెంటనే తిరిగి ఇచ్చేయాలని హెచ్చరించారు. అప్పుల వసూలు పద్ధతి ప్రకారం జరగాలి తప్ప, ఈ రకంగా కార్డులు లాక్కోవడం తీవ్రమైన నేరమని పేర్కొన్నారు. ఈ అక్రమాలపై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేశామని, కార్డులు వెంటనే వెనక్కి ఇవ్వని వడ్డీ వ్యాపారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన తీవ్రస్థాయిలో హెచ్చరించారు.

పని అడిగిన ప్రతి ఒక్కరికి పని చూపించాలి- ఏపీ డి శ్రీనివాసరావు....

మద్రిపూడి, అక్షర ప్రకాశం : వి బి జీ రాంజీ పథకం ద్వారా గ్రామీణ ప్రాంతాల్లో ఉంటున్న ప్రజలకు ఎల్నినో ప్రభావం తో సరిపడా పనులు లేనం దువల్ల పని అడిగిన ప్రతి ఒక్కరికి పనులు చూపించా లని అసిస్టెంట్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కందుకూరు డివిజన్ శ్రీనివాస్ ఆదేశించారు. బుధవారం స్థానిక వి బిజీ రాంజీ కార్యాలయం లో జరిగిన క్షేత్ర స్థాయి అధికారులతో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో ఏపిడి శ్రీనివాస

రావు పాల్గొని మాట్లాడుతూ విధులు పట్ల నిర్లక్ష్యం గా ఉండే క్షేత్ర సహాయకులను విధుల నుండి తొలగించడం జరుగు తుందని హెచ్చరించారు. గ్రామ పంచాయతీ వారీగా ఇచ్చిన టార్గెట్ మేరకు లేబర్ అచీవ్మెంట్ కాకపోతే చర్యలు తప్పవని క్షేత్ర సహాయకులను హెచ్చరించారు. పండ్ల తోటల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, మేట్స్ ఈ కే వై సీ త్వరగా పూర్తి చేయాలని, భువన్ ఫోటో క్యాప్చరింగ్ పూర్తి చేయాలని, పల్లె పండుగ 3.0 కార్యక్రమం కింద అనుమతులు పొందిన సిమెంట్ రోడ్లు, బీటీ రోడ్లు, గోకులం షెడ్లు మొదలగు పనులను ప్రోగ్రెస్ లోకి తేవాలని సిబ్బందిని ఆదేశించారు. అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్ గడ్డం రాంబాబు, ఇంచార్జ్ ఇంజనీరింగ్ కన్సల్టెంట్ బి. నాగరాజు, టెక్నికల్ అసిస్టెంట్లు, ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు అధికారులు సన్నద్ధంగా ఉండాలి

- జిల్లా కలెక్టర్ కృతిక శుక్ల..

అక్షర ప్రకాశం : పల్నాడు జిల్లాలో త్వరలో స్థానిక సంస్థల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో జిల్లాలో ఎంపీటీసీ, జడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపట్టాలని,ఎన్నికల నిర్వహణకు సంబంధిత అధికారులు సన్నద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ కృతిక శుక్లఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో ఎస్పీ జగదీశ్‌తో కలిసి మున్సిపల్ కమిషనర్లు, జిల్లా పరిషత్ సీఈఓ, జిల్లా పంచాయతీ అధికారులతో స్థానిక సంస్థల ఎన్నికల సన్నద్ధతపై కలెక్టర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల నిర్వహణలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అవసరమైన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తి చేయాలనిసూచించారు. పురపాలక సంఘాల్లో వార్డు కౌన్సిలర్లు, చైర్మన్ ఎన్నికల నిర్వహణకు అధికారులు పూర్తి స్థాయిలో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ పత్రాలు, బ్యాలెట్ బాక్సుల భద్రత కోసం అవసరమైన ప్రాంతాల్లో పటిష్టమైన స్ట్రాంగ్ రూములనుముందుగానే గుర్తించాలని ఆదేశించారు. కౌంటింగ్ నిర్వహణకు విశాలమైన హాళ్లను ఎంపిక చేసి అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని సూచించారు. స్ట్రాంగ్ రూములకు డబుల్ లాక్ విధానం అమలు చేయడంతో పాటు భద్రతా ఏర్పాట్లను పటిష్టంగా చేపట్టాలని ఆదేశించారు. గ్రామ పంచాయతీల పరిధిలో వార్డు మెంబర్లు, సర్పంచులు,ఎంపీటీసీలు, జడ్పీటీసీల ఎన్నికల నిర్వహణకు సంబంధించి కూడా అవసరమైనఏర్పాట్లను పూర్తి చేయాలని తెలిపారు. కౌంటింగ్‌కు ముందు బ్యాలెట్ పత్రాలను క్రమబద్ధంగా బండ్లింగ్ చేసే ప్రక్రియను చేపట్టాలని, వార్డు మెంబర్లు, చైర్మన్ తదితర ఎన్నికల కౌంటింగ్ కోసం అవసరమైన మేరకు వేర్వేరు హాళ్లను ఎంపిక చేయాలనిసూచించారు. రవాణా,మెటీరియల్ పంపిణీపై కార్యాచరణను సిద్ధం చేయాలని, ఎన్నికల సామగ్రి రవాణాకు అవసరమైన వాహనాలను ముందుగానే గుర్తించి సమగ్ర రవాణా ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రోడ్లు, సెక్టార్లు, జోన్ల విభజన తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. ఎన్నికల సామగ్రి పంపిణీ, రిసెప్షన్ ప్రక్రియలనుపకడ్బందీగా నిర్వహించేందుకు కార్యాచరణ సిద్ధం చేయాలని, అవసరమైన సంఖ్యలో బ్యాలెట్ బాక్సులనుముందుగానే సమకూర్చుకోవాలని సూచించారు.పంచాయతీల్లో పోలింగ్, కౌంటింగ్ ప్రక్రియ పూర్తయిన అనంతరం బ్యాలెట్ బాక్సులను సంబంధిత ట్రెజరీల్లో భద్రపరిచేలా చర్యలతీసుకోవాలన్నారు. ఎన్నికల సామగ్రిని పోలీస్ ఎస్కార్ట్, బందోబస్తు నడుమ సురక్షితంగాతరలించాలని ఆదేశించారు. పోలింగ్, కౌంటింగ్ సిబ్బందికి శిక్షణ అందించాలని, పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ల సంఖ్యను ప్రాతిపదికగా తీసుకుని తగిన సంఖ్యలో పోలింగ్ సిబ్బందినినియమించాలని కలెక్టర్ తెలిపారు. కౌంటింగ్ సిబ్బందిని కూడా ముందుగానే ఎంపిక చేసి వారికి అవసరమైన శిక్షణ అందించాలన్నారు. మాస్టర్ ట్రైనర్ల ద్వారా శిక్షణ కార్యక్రమాలను సమర్థవంతంగా నిర్వహించి ఎన్నికల విధులపై సిబ్బందికి పూర్తి అవగాహన కల్పించాలని సూచించారు. ఎన్నికల నిర్వహణకుసంబంధించి ప్రతి అంశంపై ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని, ఎన్నికల సంఘంమార్గదర్శకాలను ఖచ్చితంగా పాటిస్తూసమన్వయంతో వ్యవహరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండాఎస్ఈసీ-ఈఎంఎస్ వెబ్ పోర్టల్‌లో నమోదు చేయాలని, ప్రతి ఎంపీడీఓ కార్యాలయంలో ప్రత్యేక సాంకేతిక సిబ్బందిని ఏర్పాటు చేసుకోవాలని, వెబ్ కాస్టింగ్‌కు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎంసీసీ టీమ్స్, ఎఫ్ఎస్టీ టీమ్స్, ఎస్ఎస్టీ టీమ్స్, ఆర్వోలు, జోనల్, రూట్ అధికారులను ముందుగానే గుర్తించి జాబితాను సిద్ధం చేయాలనిఆదేశించారు. వీరందరికీ ముందుగానే వివిధ దశల్లో శిక్షణ పూర్తి చేసేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు.

వీఆర్ఏల సమ్మెకు పెద్దాపురం బార్ కౌన్సిల్ అధ్యక్షులు మద్దతు

రంగంపేట, అక్షర ప్రకాశం : రంగంపేట తహసీల్దార్ కార్యాలయం వద్ద వీఆర్ఏల సహాయ నిరాకరణ సమ్మె బుధవారం నాటికి 22వ రోజుకి చేరింది. సమ్మె శిబిరాన్ని పెద్దాపురం బార్ కౌన్సిల్ అధ్యక్షులు తటపర్తి సత్యనారాయణ సందర్శించి వారి సమ్మె కు సంపూర్ణ మద్దతుగా సంఘీభావం తెలియజేశారు. అలాగే సమ్మెలో ఉన్న వారికి బార్ కౌన్సిల్ అధ్యక్షులు సత్యనారాయణ భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వెంకటాపురం మాజీ సర్పంచ్, అడ్వకేట్ ముంగి గంగరాజు, మండలంలోని వీఆర్ఏలు తదితరులు పాల్గొన్నారు.

పోషణ్ మేళాలో ప్రతిబింబించిన 'ఏక్ భారత్ - శ్రేష్ఠ భారత్' స్ఫూర్తి

- 1వ తరగతి నుండి 11వ తరగతి వరకు విద్యార్థులచే వివిధ రాష్ట్రాల సంప్రదాయ వంటకాల ప్రదర్శన

సత్తెనపల్లి, అక్షర ప్రకాశం : కేంద్రీయ విద్యాలయ సత్తెనపల్లిలో నేడు పోషణ్ మేళాను అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో 1వ తరగతి నుండి 11వ తరగతి వరకు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. దాదాపు 1500 మందికి పైగా విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఇతరులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేశారు. కార్యక్రమాన్ని పాఠశాల ప్రిన్సిపాల్ జగదీశ్ కుమార్ గుప్తా ప్రారంభించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కంతేలి లక్ష్మి హాజరై, విద్యార్థులు ఏర్పాటు చేసిన వివిధ ఆహార స్టాళ్లను సందర్శించి వారి ప్రతిభను, కృషిని అభినందించారు.పోషణ్ మేళా ప్రత్యేకత ఏమిటంటే, విద్యార్థులు భారతదేశంలోని వివిధ రాష్ట్రాల సంప్రదాయ మరియు ప్రాంతీయ వంటకాలను తమ స్టాళ్ల ద్వారా పరిచయం చేశారు. ప్రతి రాష్ట్రానికి ప్రత్యేకమైన ఆహార వైవిధ్యం, సంప్రదాయాలు మరియు స్థానిక వంటకాల విశిష్టతలను విద్యార్థులు ఎంతో సృజనాత్మకంగా ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన వివిధ రకాల వంటకాల్లో రుచి, పోషక విలువలు, పరిశుభ్రత మరియు సురక్షితమైన ఆహార తయారీపై ప్రత్యేక శ్రద్ధ చూపించారు. వ్యక్తిగత పరిశుభ్రత, ఆహార పదార్థాల స్వచ్ఛత, సురక్షితంగా ఆహారాన్ని తయారు చేయడం మరియు సమతుల్య ఆహారం యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులు ఆచరణాత్మకంగా నేర్చుకున్నారు.ఈ పోషణ్ మేళా కేవలం వంటకాల ప్రదర్శనకు మాత్రమే పరిమితం కాలేదు. ఇది విద్యార్థులకు అనుభవాత్మక మరియు నైపుణ్యాధారిత అభ్యాసానికి ఒక గొప్ప అవకాశంగా నిలిచింది. విద్యార్థులు కార్యక్రమాన్ని ప్రణాళిక చేయడం, బృందంగా పనిచేయడం, బాధ్యతలను పంచుకోవడం, వనరులను సమర్థవంతంగా వినియోగించడం, ఖర్చు మరియు ధరలను నిర్ణయించడం, కస్టమర్లతో మాట్లాడటం, ఉత్పత్తులను ఆకర్షణీయంగా ప్రదర్శించడం వంటి అనేక జీవనోపయోగ నైపుణ్యాలను నేర్చుకున్నారు. అంతేకాకుండా, విద్యార్థుల్లో వ్యాపార దృక్పథం మరియు ఔత్సాహికతపై ప్రాథమిక అవగాహన కూడా పెరిగింది. ఒక ఆలోచనను ఎలా ప్రణాళికగా మార్చాలి, ఉత్పత్తిని ఎలా ప్రదర్శించాలి. వినియోగ దారులతో ఎలా వ్యవహరించాలి. ఆదాయం-వ్యయాలను ఎలా అర్థం చేసుకోవాలి వంటి అంశాలను విద్యార్థులు ప్రత్యక్ష అనుభవం ద్వారా తెలుసుకున్నారు.

Published by : Byrapuneni Srinivasarao, Door No.2-25, Vinodarayanipalem (v), Ammanabrolu (Post), N.G.Padu Mandal, Prakasam Dist. A.P. , Printed by : Nannuri Subba Rao, Trunk Road, Ongole Town & Mandal, Prakasam Dist, A.P. - 523001, Printed at : Vijaya Printers (offset Printing), Trunk Road, Ongole Town & Mandal, Prakasam Dist, A.P. - 523001, Published from : Door No.2-25, Vinodarayanipalem (v), Ammanabrolu (Post), N.G.Padu Mandal, Prakasam Dist. A.P. Editor : Byrapuneni Srinivasarao, Door No.2-25, Vinodarayanipalem (v), Ammanabrolu (Post), N.G.Padu Mandal, Prakasam Dist. A.P. Cell : 9848997263, E.mail : aksharaprakasam@gmail.com,